మానవ గౌరవం! సామాజిక న్యాయం!! సామాజిక ప్రజాస్వామ్యం!!!



DBRC

Dalit Bahujan Resource Centre

# అణగారిన వర్గాల సాధికారతే ధ్యేయంగా..















## దళిత బహుజన రిసోర్స్ సెంటర్




ప్రజా సమీక్షా సమావేశంలో బాధితులతో మాట్లాడుతున్న
**శ్రీ మారుమూడి విక్టర్ ప్రసాద్, ఛైర్మన్, ఎస్సీ కమిషన్** మరియు **సభ్యులు**

# మా గురించి..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలే లక్ష్యంగా, ఆయన చూపించిన మార్గమే పరమావధిగా, ఆయన ప్రవచించిన సిద్ధాంతమే పునాదిగా దళిత బహుజన రీసోర్స్ సెంటర్ (డీబీఆర్సీ) 1992లో ఆవిర్భవించింది. దళిత బహుజనుల ఆర్థిక సామాజిక అభ్యున్నతికీ, సాంస్కృతిక వికాసం, పరివర్తన కోసం నిరంతరాయంగా కృషి చేస్తోంది. ప్రత్యేకించి ఆయా వర్గాల్లోని మహిళలు, పిలల చైతన్యానికీ, జ్ఞాన సముపార్జనకీ, జీవన స్థితిగతుల్లో మార్పునకు నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందించుకుని క్షేత్రస్థాయిలో పనిచేస్తోంది. దళితులు, ఆదివాసీలు, సఫాయి కర్మచారులతోపాటు అసంఘటిత కార్మికుల జీవనోపాధులను మెరుగుపర్చేందుకూ, ఆత్మగౌరవంతో జీవించేందుకు వారిలో అవగాహన ప్రోది చేయటంతో పాటు తోడ్పాడునిస్తోంది. దళిత బహుజనుల జీవితాల్లో నిర్దిష్టమైన మార్పులు వచ్చేలా వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తోంది.



డా॥ బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాల ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న
శ్రీమతి కాకి సునీత, ఐ.ఎ.ఎస్., శ్రీ జె. మురళి, ఐ.ఎ.ఎస్., (విఆర్ఎస్)

## గమనం

దళిత బహుజనులను ఆర్థిక, సామాజిక సాధికారత, సాంస్కృతిక పరివర్తన దిశగా నడిపించటం..

## గమ్యం

దళిత బహుజనులకు మానవ గౌరవం కల్పించటం.. సామాజిక న్యాయాన్ని సాధించటం..సామాజిక ప్రజాస్వామ్య స్థాపనకు కృషి చేయటం..

## లక్ష్యం

భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కులనూ, అవకాశాలను దళిత బహుజనులు చేజిక్కించుకునేలా చైతన్యం ప్రోది చేయటం..అవగాహన కల్పించటం.. అణచివేతకు గురవుతున్న అణగారిన కులాలు, వర్గాల కోసం పరిపుష్టమైన ఆర్థిక, సామాజిక వనరులను అభివృద్ధి చేయటం, నిర్ణయాధికారంలో వారిని భాగస్వాములను చేయటం.




# ఆశయాలు

- మానవాభివృద్ధి సూచికలైన విద్య, ఆరోగ్యం, జీవనోపాధులను దళిత బహుజనుల దరి చేర్చటం..ఆత్మగౌరవంతో కూడిన జీవనం కల్పించటం..
- అణగారిన వర్గాలపై ప్రత్యేకించి మహిళలు, ట్రాన్స్ జెండర్లు, పిల్లపై కొనసాగుతున్న అమానుషమైన హింస, దాడులను అరికట్టేదుకు అవసరమైన సామాజిక మార్పులకు కృషి చేయటం..అంటరానితనం, వివక్షతలకు నిర్మూలనకు అవసరమైన కార్యాచరణతో క్షేతస్థాయిలో పనిచేయటం..
- మహిళా సాధికారత, భద్రతపై ప్రత్యేక శ్రద్ధతో కార్యాచరణ అమలు చేయటం..
- ప్రతికూల పర్యావరణ ప్రభావాలను కనిష్ట స్థాయికి తగ్గించటం కోసం పర్యావరణ, వాతావరణ మార్పులపై పనిచేయటం ..
- అట్టడుగు వర్గాల సాధికారత కోసం కేంద్ర, రాష్ట, స్థానిక ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాలను బలోపేతం చేయటం



సఫాయి కార్మికులకుసామాజిక భద్రత పథకాలపై శిక్షణ అనంతరం
శానిటరీ వర్కర్లకు రక్షణ పరికరాలను అందజేసిన డిబిఆర్‌సి

# ముఖ్య కార్యక్రమాలు









clipart-library.com

- సమాజంలో అట్టడుగువర్గాల అభివృద్ధికీ, సంక్షేమానికీ ఉద్దేశించిన నిధులు, పథకాలు, ఇతర కార్యక్రవలు అసలైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయటం..
- శక్తివంతమైన స్థానిక నాయకత్వాన్ని అభివృద్ధి చేయటం
- వర్తమాన సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చావేదికలు, వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించటం
- అధ్యయనం, పరిశోధన, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చటం
- దళిత బహుజనుల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణమైన విధానాల రూపకల్పన కోసం ప్రభుత్వాలతో కలిసి పనిచేయటం
- ప్రకృతి వైపరీత్యాలు సంభవించిపుడు సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టటం




రాష్ట్ర సదస్సులో ప్రసంగిస్తున్న డా॥ ప్రొఫెసర్ గుండిమెడ సాంబయ్య, అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం

# దళిత గిరిజన బడ్జెట్‌వాచ్

Budget watch

## ముఖ్య ఉద్దేశ్యం

**బడ్జెట్ విశ్లేషణ:** ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కేటాయించిన బడ్జెట్‌ను సమీక్షించడంతోపాటు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం రూపొందించిన వివిధ పథకాల అమలు కోసం నిర్దేశించిన నిధులను సమీక్షించడం.

**ఖర్చులను ట్రాక్ చేయడం:** వివిధ పథకాల అమలు కోసం కేటాయించిన నిధుల్లో వాస్తవ వ్యయాన్ని పరిశీలించడం..నిధుల కేటాయింపు, ఆయా కార్యక్రమాల వల్ల ఒనగూరే ప్రయోజనాలను విశ్లేషించడం, నిధుల వ్యయంలో తేడాలను గమనిస్తే ఆ విషయాలను నిర్దిష్టంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళటం..

- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాల వల్ల ఆయా వర్గాల జీవన స్థితిగతుల్లో వస్తున్న మార్పులను అంచనా వేయడంతోపాటు వాటి అమలు తీరు క్షేత్రస్థాయిలో ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోవడం..ఆశించిన ఫలితాల సాధనపై నిర్దష్టిమైన అభిప్రాయాలతో పథకాల అమలు మరింత సమర్ధవంతంగా అమలయ్యేందుకు తగిన సిఫారసులు చేయడం.



రాష్ట్రస్థాయి ప్రీబడ్జెట్ కన్సల్టేషన్‌లో ప్రసంగిస్తున్న **శ్రీ పాల్ దివాకర్, ఛైర్‌పర్సన్, ఆసియా దళిత హక్కుల ఫోరం**

- ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా అర్హులైన ప్రజలకు ఆయా పథకాల ప్రయోజనాలు అందేలా చూడడం..నిధుల కేటాయింపు, పథకాల అమలులో ఏవైనా అవకతవకలు గమనిస్తే దిద్దుబాటుకు తీసుకోవాల్సిన చర్యలపై నిర్దిష్టంగా నివేదికలు రూపొందించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం.

## భాగస్వామ్య పక్షాల సమన్వయం:

- ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం సంబంధిత ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంధ సంస్థలు, పౌర సంఘాలతో కలిసి పనిచేయడం.. ఎస్సీ కాంపోనెంట్ నిధుల ద్వారా అమలు చేస్తున్న పథకాల లక్ష్యాలను చేరుకోవటానికి అవసరమైన చర్యలపై తరచూ సమావేశాలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహించడం.

- బడ్జెట్ విశ్లేషణలు నిర్వహించడం..బడ్జెట్‌పై భాగస్వామ్య పక్షాల ఆలోచనలను అభివృద్ధి చేయడం..

- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అమలవుతున్న ముఖ్యమైన పథకాలపై అధ్యయనాలు నిర్వహించడం..

- అట్టడుగు వర్గాల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పన కోసం అవసరమైన సూచనలు చేయడం.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు బడ్జెట్ కేటాయింపులో న్యాయం చేకూరేలా విధాన నిర్ణేతలతో చర్చించడంతో పాటు అడ్వకసీ నిర్వహించడం




ఎస్సీ, ఎస్టీ రైతుల కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన – దర్శి

# దళిత గిరిజన రైతుల సాధికారత

## ముఖ్య ఉద్దేశ్యం

దళిత గిరిజనులతో పాటు ఇతర అట్టడుగు వర్గాలకు చెందిన రైతుల, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం వారిలో సమగ్రమైన అవగాహన కల్పించడం..అభివృద్ధి చెందే మార్గాలను తెలియచెప్పి ప్రోత్సాహం అందించడం.

## చేపడుతున్న కార్యక్రమాలు

- వ్యవసాయంతోపాటు ఇతర అనుబంధ శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, అందుతున్న సేవలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడం.
- వ్యవసాయం, ఉద్యానవన, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకంతో పాటు పశు సంవర్ధక శాఖలతో దళిత గిరిజనులు చేపడుతున్న పనులను అనుసంధానించి సహకారం తీసుకోవడం..ఆయా శాఖలతో సమన్వయాన్ని బలోపేతం చేయటం..
- వ్యవసాయం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గాలు 'రైతు ఉత్పత్తిదారుల సంఘాలు' ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించడం..వ్యవసాయ రంగం, వాటి అనుబంధ శాఖల్లో ఉత్తమ ఆచరణలు, వినూత్న పద్ధతులను అర్థం చేసుకోవడానికి కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక సెంటర్లతో పాటు ఆదర్శవంతమైన వ్యవసాయ క్షేత్రాల సందర్శనలకు సహకరించడం..




# పర్యావరణ శ్రామికుల (వేస్ట్ పిక్కర్స్) జీవన భద్రత

## ముఖ్య ఉద్దేశ్యం

వేస్ట్ పిక్కర్స్..చెత్త సేకరించే వారి విద్య, ఆరోగ్యం, జీవనోపాధులను మెరుగుపర్చడం.. వారికి జీవన భద్రతతో పాటు సమాజంలో గౌరవనీయమైన స్థానాన్ని కల్పించడం.

## చేపడుతున్న కార్యక్రమాలు

- వేస్ట్ పిక్కర్ల ఆరోగ్యంపై వారిలో అవగాహన కల్పించడం..పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచెప్పడం..పరిశుభ్రత, ప్రవర్తన అనే అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడం..బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించి అవగాహన పెంపొందించడం..బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం కృషి చేయడంతోపాటు దానికి సమాంతరంగా వేస్ట్ పిక్కర్ల పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించడం.
- బడికి దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి వారిని సమీప ప్రభుత్వ పాఠశాలల్లోనూ, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చేర్పించడం.
- ప్రాథమిక అర్హతలైన ఆధార్‌కార్డులు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, ఈ-శ్రమ్ కార్డులు, రేషన్ కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు, జీవిత బీమా, కార్డులతో పాటు తదితర సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుకునేందుకు అవసరమైన గుర్తింపు పత్రాలు పొందేందుకు వారికి సహకరించడం.



వేస్ట్ పిక్కర్లకు జీవనోపాధులను బలోపేతం చేయడంలో భాగంగా మూడు చక్రాల బల్లబండ్ల పంపిణీ

- ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పెన్షన్లతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను పొందేలా కృషి చేయడం.
- అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాలతో వారిని అనుసంధానించడం..
- వారి జీవనోపాధులను బలోపేతం చేయటంతోపాటు ప్రత్యామ్నాయ జీవనోపాధిని చేపట్టేందుకు తగిన తోడ్పాటు అందించడం..
- ప్రభుత్వ శాఖల అధికారులకూ, అవసరమైన సిబ్బందికీ – వేస్ట్ పిక్కర్ల మధ్య ముఖాముఖి సమావేశాలు నిర్వహించటం ద్వారా సమస్యలను వేగవంతంగా పరిష్కరించుకునేలా చేయడం.. ప్రభుత్వ పథకాలు అందుకునేందుకు అవసరమైన అవగాహన ఏర్పర్చటం.
- వేస్ట్ పిక్కర్లను ఘన వ్యర్థాల నిర్వహణా కార్యక్రమంలో భాగస్వాములుగా చేసేందుకు నగర, పట్టణ, స్థానిక సంస్థలతో చర్చించడం.





వేస్ట్ పిక్కర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధికి తోడ్పాటును అందించంలో భాగంగా బల్లబండ్ల పంపిణీ – గుంటూరు, తెనాలి.



బాలల విజ్ఞాన కేంద్రంలోని బాల, బాలికలు

# బాలల విజ్ఞాన కేంద్రాలు

## ముఖ్య ఉద్దేశ్యం

చెత్త ఏరుకోవటం, ఎలుకలు పట్టడం, కాలువల్లో చేపలు పట్టడం.. ఈ తరహా పనులు చేస్తూ సమాజంలో అత్యంత వెనుకబడిన జీవనాన్ని గడుపుతున్న కుటుంబాలను గుర్తించి వారి పిల్లలకు చదువు అనే విజ్ఞాన వెలుగులను పంచటం కోసం ప్రయత్నించడం..ఏ ఆదరణ, మద్దతుకు నోచుకోకుండా అసంఘటిత రంగాల్లో దినసరి కూలీలుగా ఉంటూ గ్రామాల్లో, పట్టణాల్లో ఊరికి దూరంగా మురికి రహదారులు, రైలు పట్టాలు, కాల్వలు, కొండలు, శ్మశానాలకు దగ్గరలో పాకలు వేసుకుని జీవిస్తున్న కుటుంబాలను గుర్తించి వారికి చెందిన పిల్లలకు విద్యపై కనీస అవగాహన కల్పించడం..వారంతా పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించటం..ఆ పిల్లలు బడిలో వివక్షత, ఆత్మన్యూనతకు గురికాకుండా అవసరమైన తోడ్పాటును అందించడం..

## చేపడుతున్న కార్యక్రమాలు

- అణగారిన వర్గాలకు చెందిన ప్రజలు నివసిస్తున్న మురికివాడల్లో బాలల విజ్ఞాన కేంద్రాలను డిబిఆర్‌సి ప్రారంభించింది. ఈ కేంద్రాలు రోజుకు రెండు గంటల చొప్పున వారంలో ఆరు రోజుల పాటు పనిచేస్తాయి. ఈ కేంద్రాల్లో పిల్లలకు విద్యపై అవగాహన రేకెత్తించే విధంగా 'జాయ్ ఫర్ లెర్నింగ్' విధానం అమలవుతున్నది.




# మహిళా సాధికారత

## ముఖ్య ఉద్దేశ్యం

అణగారిన వర్గాల మహిళల్లో విద్య, ఆర్థికాభివృద్ధి సాధన కోసం కృషి చేయడం.వారిలో నాయత్వ లక్షణాలను పెంపొందించడం..

## చేపడుతున్న కార్యక్రమాలు

- శ్రామిక మహిళలను సంఘటితం చేయడం, వారి జీవనోపాధులను మెరుగుపర్చడం
- క్షేత్రస్థాయిలో మహిళల్లో నాయకత్వ క్షణాలను పెంపొందించడం
- మహిళలకు హక్కులు, ఆరోగ్యం, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించడం
- మహిళా నాయకులను గుర్తించి, గౌరవించి వారిని ప్రోత్సహించడం
- వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న ఆర్థికాభివృద్ధిపై అవగాహన
- ఆర్థిక అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యత పెంపొందించడం



# విముక్త మరియు సంచార జాతులు

## ముఖ్య ఉద్దేశ్యం

ముఖ్య ఉద్దేశ్యం: విముక్త - సంచార జాతుల విద్య, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయటంతోపాటు వారిని ప్రధాన జనజీవన స్రవంతిలో భాగం చేయడం

## చేపడుతున్న కార్యక్రమాలు

- బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించడం
- సొంత గృహం అవసరం, ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడం
- క్షేత్రస్థాయి ప్రభుత్వ సేవా సంస్థలైన అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ వార్డు సచివాలయాలతో అనుసంధానం చేయడం.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా పథకాలను సాధించుకునేందుకు సహకరించడం
- జీవనోపాధులను బలోపేతం చేయటంతోపాటు ప్రత్యామ్నాయ, గౌరవప్రదమైన వృత్తులు చేపట్టేలా ప్రోత్సహించడం
- విద్య, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం
- బాలికలకు విద్యా ప్రాముఖ్యతను తెలియచెప్పి చైతన్యపర్చటం
- బడికి దూరంగా ఉన్న, మధ్యలో బడి మానేసిన (డ్రాప్ అవుట్స్) బాల బాలికల ను గుర్తించి వారిని ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో, సంక్షేమ వసతి గృహాల్లో చేర్పించడం.

DBRC
Dalit Bahujan Resource Centre

India LABOURLINE

1-800-833-9020













## మీరు సహాయం కోసం ఎదురుచూస్తున్న శ్రామికులా?

పని వేతనాలు, నష్టపరిహారం, వేధింపులు, ఈ-శ్రమ్ మరియు మరేదైనా ప్రభుత్వ పథకాల వివరాల కోసం మరియు పిఎఫ్ / ఈఎస్ఐ / గ్రాట్యుటీ మరియు శ్రమ లేదా మానవ హక్కుల సమస్యలు ఉంటే

ఉచిత న్యాయ సలహా మరియు మధ్యవర్తిత్వం కోసం

మాకు కాల్ చేయండి మా టోల్ ఫ్రీ నెంబర్

**18008339020**

తెలుగులో సంభాషించుట కొరకు 4 నొక్కండి

సోమవారం నుండి శనివారం వరకు

ఉదయం 10:00 నుండి సాయంత్రం 6:00 వరకు,

## మీరు ఎప్పుడు కాల్ చెయ్యాలి?

- మీరు చేస్తున్న పనికి జీతం చెల్లించనప్పుడు
- పని చేస్తున్న సంస్థలో/ప్రదేశంలో వేధింపులను ఎదుర్కొన్నప్పుడు
- పని చేస్తున్న సంస్థలో/ప్రదేశంలో మీకు ప్రమాదం జరిగి మీరు నష్టపరిహారం పొందనప్పుడు
- భవన నిర్మాణ మరియు ఇతర కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాల కోసం, వాటి ప్రయోజనాల కోసం, మరియు ఎలా నమోదు చేసుకోవాలో సమాచారం కోసం మాకు కాల్ చేయండి.

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (DBRC) మరియు వర్కింగ్ పీపుల్స్ కొయిలిషన్ (WPC) వారిచే నడుపబడుచున్నది.**



తిత్లీ తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకు నిత్యావసర వస్తువులు, టార్పాలిన్‌లు అందజేస్తున్న డిబిఆర్‌సి బృందం, **కురుప్పాం, విజయనగరం జిల్లా**

# ప్రకృతి వైపరీత్యాలపై స్పందన

## చేపట్టిన కార్యక్రమాలు

- ప్రజలను అప్రమత్తం చేయడం
- పునరావాస కేంద్రాలపై అవగాహన కల్పించడం
- బాధితులకు నిత్యావసర వస్తువులు, మంచినీరు ఉచితంగా అందించడం
- ప్రభుత్వాలు ప్రకటించిన సహాయం చివరి బాధితునికి సైతం అందేలా కృషి చేయడం
- బాధితులు త్వరగా కోలుకునేందుకు అవసరమైన సహాయం సహకారాలు అందజేయడం

## ప్రభుత్వ ప్రశంశలు

- కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) సేవలను గురించిన ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల అధికార యంత్రాంగం 75 సంవత్సరాల స్వతంత్ర్య భారత స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ప్రశంశా పత్రాలను అందజేశారు.




**నిత్యావసర వస్తువుల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న కె. మోహన్‌కుమార్, జాయింట్ కలెక్టర్, కృష్ణాజిల్లా**

**మా పోరాటం సంపద కోసమో, అధికారం కోసమో కాదు !**
**మా పోరాటం స్వేచ్ఛ కోసం, మానవ గౌరవాన్ని తిరిగి సాధించడం కోసం !!**

**- డా॥ బి.ఆర్. అంబేడ్కర్**




## Connect us:

- apdbrc@gmail.com
- 72860 45555
- dbrcindia
- @dbrcap
- www.dbrcindia.org


## Donate us:

**DALIT BAHUJAN RESOURCE CENTRE**
**Federal Bank**
Arundelpet,14th line, Guntur.
A/c No : **16710100035365**
IFSC : **FDRL0001671**


DBRC
Dalit Bahujan Resource Centre

# దళిత బహుజన రిసోర్స్ సెంటర్

డోర్ నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, 4వ లైను, భారత్‌పేట
అమరావతి రోడ్, **గుంటూరు-2.** ఫోన్: **0863-2254271, 7286045555**